# మే 19, 20 రెండు రోజుల సమ్మెలో పాల్గొనండి!
# మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు తోడ్పడండి!!

**-బిఎస్ఎన్ఎల్ఇయు**

## డిమాండ్స్

1. నాన్ ఎగ్జిక్యూటివ్స్ వేతన సవరణ వెంటనే జరగాలి.
2. పే + 78.2 శాతం పే పై ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి (చెప్పింది 30 శాతమే అయినప్పటికీ ఆచరణలో సిఎండికి 62 శాతం, జిఎంకు 50 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ అమలు జరిగింది).
3. వేతన సవరణ కాల పరిమితి 5 సంవత్సరాలకు మించకూడదు.
4. వేతన సవరణ ఒప్పందం జరిగి దానిని డిఓటి/డిపిఇ ఆమోదించేలోగా 1.1.2007 నుండి బేసిక్ పేలో 50 శాతం లేదా రూ. 3000 ఏది ఎక్కువ అయితే అది ప్రతినెలా ఇంటరిమ్ రిలీఫ్ ఇవ్వాలి.
5. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా 1.9.2008 నుండి హెచ్ఆర్ఏ రేట్లు సవరించాలి (ఎ-30 శాతం, బి-20 శాతం, ఇతర అన్ని స్టేషన్లలో 10 శాతం).
6. 1.1.2007 నుండి రివైజ్డ్ పే స్కేల్సులో బేసిక్ పే పై 5 శాతం ఇంక్రిమెంటు ఇవ్వాలి.
7. 1.1.2007 నుండి ప్రమోషన్ సందర్భంగా రెండు ఇంక్రిమెంట్లు (బేసిక్ పే పై 10 శాతం) కలిపి పే ఫిక్సేషన్ చేయాలి.
8. ఎ) బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా పెన్షనరీ బెనిఫిట్సు సవరించాలి.

   బి) బిఎస్ఎన్ఎల్‌లో రిక్రూటైన ఉద్యోగులకు పెన్షన్ స్కీమును రూపొందించాలి.

   సి) పెన్షనర్సుకు 50 శాతం ఐడిఏ మెర్జర్ అమలుచేయాలి.
9. ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా ఎలవెన్సులు, పెర్కుృ ఇవ్వాలి.
10. కాంట్రాక్టు / క్యాజువల్ కార్మికులకు సంబంధిత గ్రేడ్‌కు చెందిన రెగ్యులర్ ఉద్యోగుల కనీస వేతనంతో సమంగా వేతనం ఇవ్వాలి.

సోదరీ సోదరులారా!

ఎగ్జిక్యూటివ్స్ అందరికీ 30 శాతమే ఫిట్‌మెంట్ బెనిఫిట్ అని చెప్పినప్పటికి జిఎం, డైరెక్టర్, సిఎండి వంటి ఉన్నత స్థాయి ఎగ్జిక్యూటివ్స్‌కు ఆచరణలో 50 నుండి 62 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ అమలు జరిగింది. కానీ నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు ఫిట్‌మెంట్ బెనిఫిట్ 30 శాతం మాత్రమే ఇస్తామని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు పేచీ పెడుతున్నది.

ఈ 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ కూడా వేతన సవరణ కాలపరిమితి 10 సంవత్సరాలకు అంగీకరిస్తేనే ఇస్తామని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు మెలిక పెడుతున్నది. ప్రభుత్వరంగ సంస్థల యూనియన్లు సమైక్యంగా పోరాడి ఐదు సంవత్సరాల కొకసారి వేతన సవరణకు వీలుగా ప్రభుత్వం నుండి సాధించుకున్న ఆర్డరును

నిరుపయోగం చేసేందుకు, ఐదు సంవత్సరాల ఒప్పందం అయితే 30 శాతం కాకుండా 10 శాతమే ఫిట్‌మెంట్ ఇస్తామని మొండిగా వాదిస్తున్నది.

ఎన్‌టిపిసి, బిఇఎల్, బిహెచ్‌ఇఎల్, ఓఎన్‌జిసి, గెయిల్, హెచ్ఎఎల్, ఇసిఐఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలు ఎగ్జిక్యూటివ్స్‌కు పే+78.2 శాతం పే పై 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చేందుకు అంగీకరించాయి. కాగా బిఎస్ఎన్ఎల్‌లో ఎగ్జిక్యూటివ్స్‌కు మొదట + 68.8 శాతం పే పై 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చారు. ఇప్పుడు దీనిని సవరించి పే + 78.2 శాతం పే' పై 30 శాతం ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను ఎగ్జిక్యూటివ్స్‌కు ఇచ్చే ప్రయత్నంలో బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు వున్నది. కానీ నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు 'పే+68.8 శాతం పే' పై మాత్రమే ఈ ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇస్తామని మొండిగా వాదిస్తున్నది, వివక్షత ప్రదర్శిస్తున్నది.

నాన్-ఎగ్జిక్యూటివ్స్ పోరాడి సాధించుకున్న 5 సంవత్సరాల వేతన ఒప్పందం హక్కును నిరుపయోగం చేసేందుకు, ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ను నిరాకరించేందుకు మేనేజిమెంటు చేస్తున్న కుట్రను ఓడించి పైన తెలియజేసిన న్యాయమైన డిమాండ్స్ సాధించేందుకు 2009 మే 19-20 తేదీలలో రెండు రోజుల సమ్మెకు బిఎస్ఎన్ఎల్ యూనియన్ల ఐక్యవేదిక పిలుపు నిచ్చింది. ఈ సమ్మెలో పాల్గొనాలని అన్ని యూనియన్లకూ బిఎస్ఎన్ఎల్ఇయు విజ్ఞప్తి చేసింది. బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరూ ఈ రెండు రోజుల సమ్మెలో పాల్గొని మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు తోడ్పడాలని కోరుతున్నాము.

## మేనేజ్‌మెంటు ప్రతిపాదనలు ఆమోదిస్తున్నట్లు ఎవరూ సంతకాలు చేయవద్దు

వేతన సవరణ విషయంలో మేనేజ్‌మెంటు చేసిన ప్రతిపాదనలు ఆమోదిస్తున్నట్లు సిఎండికి తెలియజేసే లెటరుపై ఉద్యోగులచే సంతకాలు చేయించే పనిని మేనేజ్‌మెంటు ఏజెంట్లుగా పనిచేస్తున్న కొన్ని యూనియన్లు ప్రారంభించినట్లు తెలుస్తోంది. మేనేజ్‌మెంటు చేసిన ప్రతిపాదనలు కార్మిక వ్యతిరేకంగా వున్నాయి. కానీ వీటినే గొప్పవిగా చిత్రీకరించి మెరుగైన వేతన సవరణ కోసం జరిగే పోరాటాన్ని దెబ్బతీసేందుకు వీరు ప్రయత్నిస్తున్నారు. వీరు ఇచ్చే లెటరుపై ఎవరూ సంతకాలు చేయవద్దు. వీరి వైఖరిని ఖండించండి.

అభినందనలతో

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**.......................... జిల్లా శాఖ**